




ప్రజాజ్యోతి
ఖమ్మం
గురువారం 4-4-2024 పేజీలు : 6


## మీరే ఎంపీ అభ్యర్థి అనుకొని ప్రచారం

# చేయండి

### బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎంపీ నామా నాగేశ్వరరావు పిలుపు

**తల్లాడ, ఏప్రిల్ 3 (ప్రజాజ్యోతి):** గ్రామాల్లో మీరే ఎంపీ అభ్యర్థి అనుకొని బీఆర్ఎస్ గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేయాలని ఖమ్మం ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం తల్లాడలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, ఈ వందరోజుల్లో వాళ్ళేం చేశారో ప్రజలకు అర్థమవుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బేరీజ్ వేసుకొని వచ్చే ఎన్నికల్లో ఓట్లు వేయాలని అభ్యర్థించారు. గత ఎన్నికల్లో ఈ మండలం నుంచి 32వేల మెజార్టీ వచ్చిందని, ఈసారి కూడా అలా వచ్చేందుకు కృషి చేయాలని కోరారు. తొలుత సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటయ్య మాట్లాడుతూ తల్లాడ మండలంలో నామాకు మెజార్టీ తెస్తేనే మనకు ఆనందం కలుగుతుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని, అయినా కూడా ఓటమి బాధ కలిగించిందన్నారు. మరలా మనకి ఒక అవకాశం వచ్చిందని, ఈసారి నామాను గెలిపించుకొని కేసిఆర్ కు కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, జడ్పిటిసి దిరిషాల ప్రమీల, పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు, దుగ్గిదేవర వెంకట్ లాల్, శీలం కోటా రెడ్డి, కేతినేని చలపతి, బద్దం కోటి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతులను

# ఈ నెల 15లోగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ విపి గౌతమ్




**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 3 ప్రజాజ్యోతి**
పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌళిక సదుపాయాల కల్పన పనులు ఏప్రిల్ 15 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆర్ అండ్ బి, పీఆర్, విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖ, మునిసిపల్ శాఖల ఇంజనీర్లు, మండల విద్యాధికారులు,అధికారులతో పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పనపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పన యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎల్ఇడి లైట్లు, గదికి కనీసం రెండు ఫ్యాన్ల ఏర్పాటు ఉండాలన్నారు. టాయిలెట్లు వాడుకలో ఉండి, రన్నింగ్ వాటర్ సదుపాయం ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రం బయట వీధి లైట్ల ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు వేరే వేరే వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెయింటింగ్ అవసరమున్నచోట, చేపట్టి పూర్తి చేయాలన్నారు. ఏప్రిల్ 23 నాటికి పాఠశాలలు సెలవు దినాలు ప్రారంభమవుతాయని, అప్పుడు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందుబాటులో ఉండరని, కావున ఏప్రిల్ 15 లోగానే పనులు పూర్తి అయ్యేలా పకడ్బందీ కార్యాచరణ చేయాలన్నారు. విద్యుద్దీకరణకు సంబంధించి, వ్రేలాడే వైర్లకు పైపింగ్ చేపట్టి నీట్ గా పనులు పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో కేవలం ఎన్నికల వసతుల్లాగా కాగా శాశ్వత ప్రాతిపదికన వసతుల కల్పన చేయాలన్నారు. వేసవి సెలవుల అనంతరం పిల్లలు పాఠశాలలకు వచ్చినప్పుడు, పాఠశాలల రూపురేఖలు చూసి సంతోషపడుతారని, పిల్లల నమోదులు పెరుగుతాయన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, డిఆర్డిఓ సన్యాసయ్య, జడ్పి సిఇఓ వినోద్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, ఆర్ అండ్ బి, పీఆర్, విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖ, మునిసిపల్ శాఖల ఇంజనీర్లు, మండల విద్యాధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలపై నిర్లక్ష్యం

# వహిస్తే కఠిన చర్యలు

### మేడిదపల్లి నర్సరీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన. ఏపీడి శ్రీదేవి

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి :**
వేసవిలో నర్సరీలు సంరక్షణ తీసుకోవాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఉందని నర్సరీలో ఉన్న మొక్కలను సంరక్షణతో పాటు వాటికి ఎప్పటికప్పుడు నీరు అందించాలని నర్సరీలపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మొక్కలను ఇప్పుడు సంరక్షించినట్టయితే వర్షాకాలం సీజన్లో మొక్కలు నాటేందుకు వేపుగా ఎదుగుతాయని ఏపీడి శ్రీదేవి అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో నర్సరీలను పరిశీలించి అనంతరం ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు.

మిగతా 2లో...



# జిల్లాలో జరిగిన ప్రతి అభివృద్ధిలో నామ ముద్ర ఉంది : ఎంపి నామ

**- బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సన్నాహక సమావేశం - నామను గెలిపించి పార్లమెంట్ కు పంపిద్దాం: తాత మధు**
**- కసి తో పని చేసి నామను గెలిపించాలి:వద్దిరాజ్ రవిచంద్ర - నామ ను గెలిపించి కేసీఆర్ కు అండగా నిలుద్దాం: లింగాల**




**బోనకల్, ఏప్రిల్03, ప్రజా జ్యోతి:**
మండల పరిధిలోని జానకీపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సన్నాహక సమావేశంలో నామ నాగేశ్వరరావు, తాతా మధు, వద్దిరాజు రవిచంద్ర, లింగాల కమలరాజ్, కొండబాల కోటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ మోసపోయామని ఇప్పుడు ప్రజలు గోస పడుతున్నారు... వారి ఆలోచనలతో ఏకీభవించి, కసి తో పని చేసి, తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ పిలుపునిచ్చారు. బోనకల్ మండలం జానకీపురం గ్రామంలో మంగళవారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో నామ నాగేశ్వరరావు మాట్లాడారు. ప్రజలు ఓట్లేసి ఇచ్చిన అధికారం వల్లనే రెండు సార్లు పార్లమెంట్ కు పోయి ప్రజల వాణిని, వారి గొంతుకగా వినిపించానని అన్నారు.నేను పార్లమెంట్ లో ఉన్నా ఎప్పుడూ జిల్లా ప్రజల ద్యాసే ఉంటుందని అన్నారు. మళ్లీ మూడోసారి గెలిపించి పార్లమెంట్ కు పంపిస్తే మరింత అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు. కష్ట కాలం లో నన్ను గెలిపించి, కేసీఆర్ కు అండగా ఉండాలని పేర్కొన్నారు.కేసీఆర్ ఆశీర్వాదం తో పార్లమెంట్ లో ఎన్నో సమస్యలపై గళం విప్పి, కేంద్రంపై పోరాడి, అనేకమైనవి సాదించానని చెప్పారు.కాంగ్రెస్, బీజేపీ నుంచి గెలిచిన తెలంగాణ ఎంపీలు ఏనాడు రాష్ట్రం గురించి మాట్లాడిన సందర్భం లేదన్నారు. తన కృషి వల్లనే జిల్లాలో రాష్ట్ర రహదారులు జాతీయ రహరులుగా మారాయని, భద్రాచలం - కొవ్వూరు రైన్ కోసం 120 కి పైగా కేంద్రానికి లెటర్లు రాశానని, కేంద్ర మంత్రులను, అధికారులను పెద్ద ఎత్తున కలిసిన ఫలితంగా ఇవన్నీ సాధ్యమయ్యాయని అన్నారు. జిల్లా లో జరిగిన ప్రతి అభివృద్ధి లో నామ ముద్ర ఉంటుందని స్పష్టం చేశారు.10 ఏళ్లలో కేసీఆర్ దిశా నిర్దేశకత్వంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ అభివృద్ధిని సాధించిందని , వరి ఉత్పత్తి లో దేశంలోనే నెంబర్ వన్ ప్రగతి సాధించామని చెప్పారు. మాయ, మోసపు మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వల్ల ఈ నాలుగు నెలల కాలంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ పాలన వస్తే ఎలా ఉంటాదో గతంలో కేసీఆర్ చెప్పినట్లే కాంగ్రెస్ పాలన జరుగుతుందని, కష్టాలకు విసిగిపోయిన ప్రజలు మార్పు కోరుతున్నారని అన్నారు.రైతు బిడ్డగా ప్రజల కష్టాలు దగ్గరగా కళ్లారా చూశాను... గత కాంగ్రెస్ పాలనలో కరెంట్, సాగు, తాగునీటి సమస్యలు తో పాటు అప్పుల పాలై రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఎప్పుడూ ధర్నాలు చేసే వారమని గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు అవే పరిస్థితులు దాపురించాయని అన్నారు.కష్ట కాలంలో పార్టీ అభ్యర్థుల గెలుపు ఎంతో అవసరమని, తనను మంచి మెజార్టీతో గెలిపించి, కేసీఆర్ కు అండగా నిలవాలని నామ నాగేశ్వరరావు కోరారు. పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో నామను బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించాలని, బోనకల్ మండలం నుంచి మంచి మెజార్టీ తీసుకువచ్చేందుకు కృషి చేయాలని కోరారు. నామ గెలిస్తేనే తెలంగాణ ప్రజల హక్కులు కోసం, పెండింగ్ నిధులు, ప్రాజెక్టులు , ఇతర సమస్యలు సాదించడానికి,పార్లమెంట్ లో జిల్లా వాణి వినిపించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. నామ గెలిస్తేనే తెలంగాణ బిడ్డల ప్రయోజనాలు నెరవేరుతాయని మధు అన్నారు.రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ ఉత్తమ పార్లమెంటేరియన్ నామ గెలుపు ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో అవసరమన్నారు. నామను గెలిపించి కేసీఆర్ కు అండగా ఉండాలన్నారు. ఏదో జరుగుతుందని ప్రజలు ఆశించి, కాంగ్రెస్ ను గెలిపించారని, అదే ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు కర్రు కాల్చి, వాత పెట్టబోతున్నారని అన్నారు. నామ గెలుపు ఒక మైలు రాయిగా నిలిచి పోతుందని అన్నారు.జడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్ మాట్లాడుతూ కష్టకాలంలో నామను మంచి మెజార్టీతో గెలిపించుకుని, కేసీఆర్ కు అండగా ఉండాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. అందరూ సమైఖ్య%శీ%గా కలసి పని చేసి, నామ కు మెజార్టీ తీసుకురావాలన్నారు.పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, బంధం శ్రీనివాసరావు, బాణోత్ కొండ, మోదుగుల నాగేశ్వరరావు, జంగా రవి, గద్దల వెంకటేశ్వర్లు, వేమూరి ప్రసాద్, కాకాని శ్రీనివాసరావు , తన్నీరు రవి, నామ సేవా సమితి నుంచి రాజేష్, కృష్ణ ప్రసాద్ తదితరులతో పాటు వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు ను పార్టీ కార్యకర్తలు శాలువతో సత్కరించి, తమ అభిమానం చాటుకున్నారు.

# నర్సరీలపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**మేడిదపల్లి నర్సరీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన. ఏపీడి శ్రీదేవి**

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి :**
వేసవిలో నర్సరీలు సంరక్షణ తీసుకోవాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఉందని నర్సరీలో ఉన్న మొక్కలను సంరక్షణతో పాటు వాటికి ఎప్పటికప్పుడు నీరు అందించాలని నర్సరీలపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మొక్కలను ఇప్పుడు సంరక్షించినట్టయితే వర్షాకాలం సీజన్లో మొక్కలు నాటేందుకు వేపుగా ఎదుగుతాయని ఏపీడి శ్రీదేవి అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో నర్సరీలను పరిశీలించి అనంతరం ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. మేడిదపల్లి గ్రామంలో నర్సరీని పరిశీలించి మొక్కల సంరక్షణ చాలా బాగా ఉందని ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. వేసవిలో మొక్కల సంరక్షణపై పంచాయతీ కార్యదర్శి సాలే ఉపేందర్ కు సూచనలు ఇచ్చారు. అనంతరం ఉపాధి హామీ కూలీ పనులను పరిశీలించి కూలీలకు ఎప్పటికప్పుడు తాగునీరు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పని వద్ద టెంటు సమకూర్చాలని ఆమె తెలిపారు. కూలీలకు ప్రతిరోజు రోజువారి కూలిపడేందుకు పనులను చూయించాలని గ్రామాల్లో అవసరం ఉన్న పనులను చేయించాలని ఆమె తెలిపారు. ముఖ్యంగా వేసవిలో మంచినీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు మంచినీటి బావుల పుడిక, చేతి బోర్ల మరమ్మతులు చేయించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈసీ అరుంధతి, పంచా యతీ కార్యదర్శులు సాలె ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.





# ఇఫ్తార్ విందుకు ఆహ్వానించిన పిండిప్రోలు మైనార్టీ నాయకులు





**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 3,ప్రజాజ్యోతి :**
మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో ఏప్రిల్ 5 వ తేదీన సాయంత్రం 6.30 గంటలకు పిండిప్రోలు మసీదు వద్ద జరిగే ఇఫ్తార్ విందుకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు ఇన్చార్జి తంబూరి దయాకర్ రెడ్డిని, కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ నాయకులు కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ చావా శివరామకృష్ణ, లను బుధవారం క్యాంపు కార్యాలయంలో కలిసిన కాంగ్రెస్ పార్టీ యువజన మండల నాయకులు దూదిమెట్ల వెంకట్ పిండిప్రోలు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రావూరి యాకూబ్ రావు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ సలీం, షేక్ అప్జల్, షేక్ యాకూబ్, షేక్ మసూద్, షేక్ మైబూ, షేక్ యాకూబ్ పాషా, షేక్ పందు, షేక్ నజీర్, షేక్ నాగుల్ మీరా, తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ కోమలను సన్మానించిన ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు

**హనుమకొండ ప్రతినిధి ఏప్రిల్ 3( ప్రజాజ్యోతి):**
పరకాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులకు ఉపాధి హామీ సిబ్బందికి సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా 2023/ 2024 సంవత్సరంలో మండలంలోని 10 గ్రామాలలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా నిర్వహించి జిల్లాలో ఉత్తమ స్థాయిలో నిలిచిన లక్ష్మీపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి రిజ్వానా ఫీల్డ్ అసిస్టెంట్ చిరంజీవి నాగారం పంచాయతీ కార్యదర్శి రమేష్ ఫీల్డ్ అసిస్టెంట్ గడ్డం కోమల మరియు పోచారం పంచాయతీ కార్యదర్శి కవిత ఫీల్డ్ అసిస్టెంట్ మురళి కి ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు ఎంపీఓ భాస్కర్ ఏపీవో ఇందిర వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు తనదైన శైలిలో పనిచేస్తూ ఉపాధి హామీ సిబ్బందికి పని కల్పిస్తూ మండలానికి మంచి పేరు తీసుకువచ్చిన శుభ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించడం జరిగిందని ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈసీ రజనీకాంత్ టెక్నికల్ అసిస్టెంట్ సుమలత 10 గ్రామాల పంచాయతీ కార్యదర్శులు 10 గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## వాహనాలను తనిఖీ చేసిన తల్లాడ ఎస్సై కొండలరావు



తల్లాడ, ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. కొండలరావు తల్లాడ, అన్నారుగూడెం గ్రామాల సమీపంలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్లు, తదితర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎక్కడ నుంచి వస్తున్నారు. వాటికి సంబంధించిన బిల్లులు ఉన్నాయా అని ఆరా తీశారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నగదును తీసుకెళ్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహనదారులందరూ తప్పనిసరిగా పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. లేనిపక్షంలో జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కానిస్టేబుల్ మల్లిఖార్జున్, రంజిత్, సిబ్బంది ఉన్నారు.

## ఖమ్మం కమిషనరేట్లో పట్టుబడిన 230 కిలోల గంజాయి దహనం

ఖమ్మం క్రైమ్ ఏప్రిల్ 3 ప్రజాజ్యోతి



వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నేతృత్వంలో బుధవారం శాస్త్రీయ పద్ధతిలో దహనం చేశారు.ఖమ్మం పోలీస్ కమిషనరేట్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన, సీజ్ చేసిన 230 కిలోల ఎండు గంజాయిని పోలీస్ కమిషనర్ పర్యవేక్షణలో పోలీస్ ఫైరింగ్ రెంజ్ మంచుకొండ అటవీ ప్రాంతంలో నిర్వీర్యం చేశారు.ఖమ్మం వన్ టౌన్ ,తల్లాడ , వైరా పోలీస్ స్టేషన్లకు సంబంధించిన 13 కేసుల్లో గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు జరిపిన నేరస్థులను అరెస్టు చేసినట్లు అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్ తెలిపారు.జిల్లాలో ఠాణాల్లో నిల్వ ఉన్న గంజాయి సరకును కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్వీర్యం చేశామన్నారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్, ఏసీపీ సాంబరాజు , టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లయ్య,సిఐ స్వామి, రఘునాథపాలెం సిఐ శ్రీహరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పార్టీకి తీరని లోటు. సిపిఐ నాయకుడు మృతి చల్లా వెంకటేశ్వర్లు

**మృతి పార్టీకి తీరని లోటు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు**



చింతకాని సిపిఐ సీనియర్ నాయకులు చల్లా వెంకటేశ్వర్లు మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి పేర్కొన్నారు. కోమట్ల గూడెం గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు చల్లా వెంకటేశ్వర్లు బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. వెంకటేశ్వర్లు మరణ వార్త తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి కోమట్ల గూడెం గ్రామంలో వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు పార్టీ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జునరావు, కార్యదర్శి వేముల జానకి రామయ్య, రామిరెడ్డి, బక్కి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రాజకీయ పార్టీల సమక్షంలో ఆన్లైన్ ద్వారా ఈవీఎం యంత్రాల రాండమైజేషన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 3 ప్రజాజ్యోతి

ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి సెగ్మెంట్లకు సంబంధించిన 1459 పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివిప్యాట్ల మెదటి ర్యాండమేజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్లు వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్లైన్ ద్వారా పారదర్శకంగా ఇవిఎం యంత్రాల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు ఆయన అన్నారు. ఖమ్మం సెగ్మెంట్ పరిధిలోని 355 పోలింగ్ కేంద్రాలకు గాను 24 శాతం అదనంతో 440 బ్యాలెట్ యూనిట్లు, 440 కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంతో 497 వివిప్యాట్లు కేటాయించబడినట్లు, పాలేరు సెగ్మెంట్ పరిధిలోని 290 పోలింగ్ కేంద్రాలకు గాను 24 శాతం అదనంతో 359 బ్యాలెట్ యూనిట్లు, 359 కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంతో 375 వివిప్యాట్లు, మధిర సెగ్మెంట్ పరిధిలోని 268 పోలింగ్ కేంద్రాలకు గాను 25 శాతం అదనంతో 335 బ్యాలెట్ యూనిట్లు, 335 కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంతో 352 వివిప్యాట్లు, వైరా సెగ్మెంట్ పరిధిలోని 252 పోలింగ్ కేంద్రాలకు గాను 25 శాతం అదనంతో 315 బ్యాలెట్ యూనిట్లు, 315 కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంతో 352 వివిప్యాట్లు, సత్తుపల్లి సెగ్మెంట్ పరిధిలోని 294 పోలింగ్ కేంద్రాలకు గాను 25 శాతం అదనంతో 367 బ్యాలెట్ యూనిట్లు, 367 కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంతో 411 వివిప్యాట్లు ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించబడినట్లు జిల్లా ఎన్నికల అధికారి అన్నారు. ర్యాండమైజేషన్ ప్రకారం ఇవిఎం లను వేరుచేసి, భద్రత నడుమ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారంతో సంబంధిత స్ట్రాంగ్ రూంలకు తరలించనున్నట్లు తెలిపారు. ఖమ్మం, పాలేరు సెగ్మెంట్ల కు సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో, వైరా సెగ్మెంట్ కు సంబంధించి వైరా లోని సాంఘీక సంక్షేమ బాలిక రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో, సత్తుపల్లి సెగ్మెంట్ కు సంబంధించి జ్యోతినిలయం హైస్కూల్ లో, మధిర సెగ్మెంట్ కు సంబంధించి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్ట్రాంగ్ రూంలు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు ఏర్పాటుచేస్తున్నట్లు ఆయన అన్నారు. శిక్షణ, అవగాహన కార్యక్రమాల నిర్వహణ కు 146 ఇవిఎం లను కేటాయించామన్నారు. ఈనెల 18 న నోటిఫికేషన్ వెలువడనున్నట్లు, ఈ నెల 25 వరకు నామినేషన్ల స్వీకరణ, 26న స్క్రూటినీ, చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఏప్రిల్ 8 నుండి హెల్ప్ డెస్క్ ప్రారంభించి, నామినేషన్ల ఫారాలు అందజేస్తామని, నామినేషన్ల దాఖలుకు ఇసిఐ నుండి వచ్చిన ప్రింటెడ్ ఫారం లు అందజేస్తామన్నారు. పోటీచేయు అభ్యర్థులు, దేశంలో ఎక్కడైనా ఓటుహక్కు కలిగివుండాలని, ప్రపోజర్లు ఆయా నియోజకవర్గంలో ఓటుహక్కు కలిగి ఉండాలని అన్నారు. ఓటు ఉందో, లేదో తనిఖీ చేసుకోవాలని ఆయన తెలిపారు. ఓటు నమోదుకు ఏప్రిల్ 15 న చివరి గడువు ఉన్నప్పటికి, అప్పటి వరకు వేచిచూడక వెంటనే దరఖాస్తుచేసుకోవాలన్నారు. అనుమతుల కొరకు 48 గంటల ముందస్తుగా దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు గురువారం తుది ఎలక్టోరోల్ పబ్లికేషన్ చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. ఫైనల్ పబ్లికేషన్ రాగానే కాపీ అందజేస్తామన్నారు. ఓటర్ హెల్ప్ లైన్, సి-విజిల్ యాప్ లకు విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఎపిక్ కార్డుల పంపిణీకి చర్యలు చేపట్టామన్నారు. ఎన్నికల విధుల సిబ్బందికి ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు, దీనిపై ఏజెంట్లకు అవగాహన కల్పించాలన్నారు. 85 సంవత్సరాలు పైబడినవారు, దివ్యా%శ%గులకు హెూం ఓటింగ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని, స్వేచ్ఛ, న్యాయబద్ద ఎన్నికల నిర్వహణకు అన్ని పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, జెడ్పి సిఇఒ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బీఎస్పీ పార్టీ ప్రతినిధి చెరుకుపల్లి నాగేశ్వరరావు, బిజెపి పార్టీ ప్రతినిధి జివిస్ ఆర్ఏ. విద్యాసాగర్, సిపిఐ (ఎం)పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాశ్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చీకటి రాంబాబు, టిడిపి పార్టీ ప్రతినిధులు పొలదుగు టిఆర్. కృష్ణప్రసాద్, కొండబాల కరుణాకర్, అధికారులు పాల్గొన్నారు.

## రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**కూసుమంచి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర మండల వ్యవసాయ శాఖ అధికారి ఎన్ సీతారాం రెడ్డి**



తిరుమలాయపాలెం, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి :

రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ధాన్యం నాణ్యత ప్రమాణాలు పాటించాలని కూసుమంచి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర మండల వ్యవసాయ శాఖ అధికారి ఎన్ సీతారాం రెడ్డి తెలిపారు మండల పరిధిలోని బీరోలు, ఏలు వారి గూడెం గ్రామాల్లో వరి పొలాలను పరిశీలించి రైతులు ఆరుగాలం కష్టించి పండించిన మంటను దళారులకు అమ్ముకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసె కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని వారు సూచించారు వరి ధాన్యం అమ్ముకొనుటకు ఎఫ్ క్యు నాన్స్ నాణ్యత ప్రమాణాలు ఎలా పాటించాలో రైతులకు వివరించినారు రైతులు వరి ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రాల్లో విక్రయించినట్లయితే మద్దతు ధర పొందవచ్చని తెలియజేశారు అదేవిధంగా వచ్చే వానాకాలం సీజన్ కు సంబంధించి రైతులు చేయాల్సిన ముందు చర్యలు గురించి వివరించారు రైతులు విత్తనాల ఎంపిక లో సంబంధిత అధికారులను సంప్రదించాలని ముందస్తుగా పచ్చిరొట్ట ఎరువును వాడాలని సూచించారు రైతు వేదికల్లో జరుగుతున్న వీడియో కాన్ఫరెన్స్ లల్లో శాస్త్రవేత్తల సహాలు సూచనలు పాటించాలని రైతులను కోరినారు ఈ కార్యక్రమంలో ఏఈఓ లంకె రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ సభ ఎన్నికల ఏర్పాట్లపై పాత్రికేయులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్




**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 3 ప్రజాజ్యోతి**

ఈ నెల 18న లోకసభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుందని, ఈనెల 25 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి లోకసభ ఎన్నికల ఏర్పాట్లపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్ 26న నామినేషన్ల స్క్రూటినీ ఉంటుందని అన్నారు. నూతన కలెక్టరేట్ లో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసి, నామినేషన్ ఫారాలు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. పోటీచేసే అభ్యర్థి దేశంలో ఎక్కడైనా ఓటరుగా నమోదయివుండాలని, ప్రపోజర్లు ఆయా నియోజకవర్గంలో ఓటర్లుగా నమోదై ఉండాలన్నారు. ఓటరు జాబితాలో ఓటరుగా నమోదైనది, లేనిదీ తనిఖీ చేసుకోవాలన్నారు.

ఏప్రిల్ 14 వరకు ఓటరుగా నమోదుకు అవకాశం ఉన్నప్పటికీ, ఆలస్యం చేయక వెంటనే నమోదులు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 5న 52987 ఎపిక్ కార్డులు పంపిణీ చేసినట్లు, 54866 కార్డులు ప్రింటింగ్ కొరకు ఇచ్చినట్లు ఆయన అన్నారు. జిల్లాలోని 1459 పోలింగ్ కేంద్రాలన్నిటిలో అన్ని కనీస సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టామన్నారు. కనీస సౌకర్యాల కల్పనతో పాఠశాలలు బాగుపడతాయన్నారు. 600 పోలింగ్ కేంద్రాల్లో బాత్ రూమ్ కమ్ టాయిలెట్ల నిర్మాణం చేపట్టినట్లు ఆయన అన్నారు. తీవ్ర ఎండల దృష్ట్యా త్రాగునీరు, నీడకు ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ జారీకి చర్యలు చేపడతామన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. 3620 మంది పీవో ఏపీవో లకు శిక్షణ ఇచ్చినట్లు, ఇవిఎం ల నిర్వహణపై హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చామన్నారు. శిక్షణ కేంద్రంలోని పోస్టల్ బ్యాలెట్లు, ఇడిసి లు ఎన్నికల విధుల సిబ్బంది నుండి తీసుకున్నట్లు ఆయన అన్నారు. ఏప్రిల్ చివరి వారంలో రెండో శిక్షణ ఏర్పాటుచేయనున్నట్లు ఆయన అన్నారు. ఇవిఎం ల మొదటి విడత ర్యా%శీ%డమైజేషన్ ద్వారా ఏ ఏ సెగ్మెంట్ ఏ ఇవిఎం లు వెళ్ళాలో ఆన్లైన్ ద్వారా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి చేశామన్నారు. శిక్షణ, అవగాహన కార్యక్రమాల నిర్వహణకు 146 ఇవిఎంల కేటాయింపు చేశామన్నారు. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సి-విజిల్, టోల్ ఫ్రీ 1950 పై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, జిల్లాలో 12 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 15 ఎస్ఎస్టీ, 15 ఎఫ్ఎస్టీ, పోలీసుల ద్వారా ముమ్మర తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 54 కేసులు నమోదుచేసినట్లు, 359 లీటర్ల మద్యం, ఒక కిలో గంజాయి , 77 లక్షల 10 వేల నగదు సీజ్ చేసినట్లు తెలిపారు. 50 వేలకు పైబడి నగదుతో ప్రయాణిస్తున్నప్పుడు సంబంధిత నగదు డాక్యుమెంట్లు వెంట ఉండాలన్నారు. జిల్లాలో ఎటువంటి లా అండ్ ఆర్డర్ ఫిర్యాదులు రాలేదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, డిపిఆర్వో ఎం.ఏ. గౌస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ వారి సమక్షంలో పరిశీలన చేయండి

**- అసలు దొంగలు ఎవరు అనేది తెలుసుకోవాలనే దిశగా విచారణ చేయాలి**

**- కాలనీ నుండి తీసుకెళ్లిన వారిని బలవంతంగా ఒప్పించాలని చూస్తున్నారు**




**ఖమ్మం అర్బన్ ఏప్రిల్ 3 ప్రజాజ్యోతి**

ఖమ్మం జిల్లా అర్బన్ మండలం వెలుగుమట్ల రెవెన్యూ వినోబా నవోదయ కాలనీ ప్రజల ఇండ్లల్లో పోలీసు అధికారులు వెళ్ళి తిరుగుతూ సోదాలులాంటి వికృత చర్యలను కొనసాగిస్తూ ది:02-03-2024 మంగళవారం రోజున కాలనీకి వచ్చి సుమారు ఎనిమిది మంది వ్యక్తులను తీసుకెళ్ళి డబ్బులు ఎక్కువ మొత్తాలలో తీసుకున్నారనే తప్పు జరిగిందని మా కాలనీ నుండి తీసుకెళ్లినవారిపై బలవంతంగా ఒప్పించాలని చూసారు కానీ పోలీసులకు అనుకూలమైన సమాధానం రాలేదని మీరు ఇంటికి ఒకరు ఆడ మనిషి స్టేషన్ కు వచ్చి వివరణ ఇవ్వాలనే విచారణ చేయడంలాంటి చర్యలు సరైనవి కావు . మా వినోబా నవోదయ కాలనీ ప్రజల ఏమైనా దొంగతనం చేశారా...లేక హత్యలు చేయించారా.. చేశారా..!ఖమ్మం చుట్టూ ప్రక్కల ఎన్నో ప్రభుత్వ భూములు కబ్జాకు గురి అవుతున్నాయి వాటిని వెలికి తీసి కాపాడాల్సిన రెవెన్యూ వ్యవస్థకు బాధ్యత లేదు కానీ మా కాలనీపై పోలీసులకు మా భూమిలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఏమున్నది...!ఆక్రమదారులు అయిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెప్పిన మాటలు,నిరాధారమైన పిర్యాదును నమ్మి, కాలనీకి ఉన్న హైకోర్టు ఉత్తర్వులను దిక్కరించి చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఇష్టం వచ్చినట్లు విచారించడం పోలీసు వ్యవస్థ వ్యవహరించే తీరు మార్చుకొని,చట్ట పరిధిలో ఉన్న వాటితో నడుచుకోవాలని అలాగే.. డబ్బులు ఎక్కువ మొత్తాల్లో తీసుకున్నారని విచారించడానికి ముందు వినోబా నవోదయ కాలనీకి 2018, 2019 లలో వచ్చిన హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు కానీ అమలు చేయలేదు.చేయక పోగా కాలనీ ప్రజలు ఆనాటినుండి నీళ్ళు,కరెంట్ లేక పసి పిల్లలు,వృద్దులు కుటుంబాలతో ఎండ,వాన చీకటిలో నానా బాధలు పడుతుంటే ఆ సమస్యలు పట్టించుకోలేని ప్రభుత్వం ఈరోజు డబ్బులు వసూలు చేస్తున్నారు అని కాలనీ ప్రజలను పోలీసు స్టేషన్ కు పిలిచి విచారణ చేయడం ఇది ఎంతవరకు న్యాయం.!అసలు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అయిన వెజెళ్ళ సురేష్,ముళ్ళ కిషోర్,ఏనుగుల గాంధీ అను వ్యక్తులను పిలిచి భూదాన భూమి మీకు ఎలా రిజిస్టర్ అయినదని,లేక ఆ భూమి మీ వారసత్వపు పట్టాభూమా అని వాళ్ళ దగ్గర ఉన్న ఆధారాలను రెవెన్యూ వారి సమక్షంలో పరిశీలన చేస్తే అసలు దొంగలు ఎవరు అనేది తెలుసుకోవాలనే దిశగా విచారణ చేయండి . న్యాయంగా చట్టబద్ధతగా ఆధారాలతో నివసిస్తున్న వినోబా నవోదయ కాలనీలో ప్రజలను ఆడవారిని పిలిచి విచారణ చేయడం మానుకోవాలని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ పడిగ యర్రయ్య అన్నారు . ఈ కార్యక్రమంలో ఇండ్ల స్థలాల కమిటీ అధ్యక్షులు కామ్రేడ్ జంగం రాంచందర్ , సభ్యులు కుంజ కృష్ణయ్య,కొట్టే బాసు , నారాటి చంద్రమోహన్ , షేక్ అనీఫ , గడ్డి వెంకటనర్సమ్మ , అవుల శిరీష ,కల్తీ పద్మ మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## సిఓఈలో సీటు సాధించిన లిటిల్ ఫ్లవర్ విద్యార్థిని సిరి చందన

**- నవోదయలో మెరిసిన లిటిల్ ఫ్లవర్ విద్యార్థిని అజిత**

**- టిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం కల్లూరుకి ఘన కీర్తి తెచ్చిన విద్యార్థులను అభినందించిన- యాజమాన్యం**



**కల్లూరు ఏప్రిల్ 03(ప్రజాజ్యోతి):** సిఓఈలోను, నవోదయ లోను మెరిసిన లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులను అభినందించిన డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ ఆనంద్ బుధవారం కల్లూరు పట్టణ పరిధిలోని లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులను స్కూల్ యాజమాన్యం ఘనంగా సత్కరించింది.సిఓఈ లో సీటు సాధించి కల్లూరు మండలంలోని ప్రథమ ర్యాంకు సాధించిన మేక సిరి చందనను నవోదయలో సీటు సాధించిన అజితను మిత్రులవారు స్కూల్ యాజమాన్యం,సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి చదువుపై మక్కువతో లిటిల్ ఫ్లవర్ స్కూల్లో చదువుతూ ఉన్నత స్థాయి శిఖరాలను అందుకునేందుకు విద్యార్థులకు తొలి బాటగా మారిందని ఇటువంటి బాటలో బుడత బంగారు బాటలో పయనించే విధంగా ఇటు సి ఓ ఈ లోను, నవోదయలోను లిటిల్ ఫ్లవర్ విద్యార్థులు ఎంతో గొప్పగా సీట్లు సాధించటం అభినందనీయమని అన్నారు. నితిన్ యాజమాన్యం ఉపాధ్యాయులు ఇంగ్లీష్ మీడియం సిస్టర్లు అభినందనలు తెలిపారు.

**లోక్‌సభల ఎన్నికలలో భాగంగా మీడియా సెంటర్ ను**

## ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 3 ప్రజాజ్యోతి**



లోకసభ ఎన్నికలను పురస్కరించుకుని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మీడియా సెంటర్ ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి బుధవారం ప్రారంభించారు. మీడియా సెంటర్ లో ఏర్పాట్లను పరిశీలిం చారు. పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, డిపిఆర్వో ఎం.ఏ. గౌస్, అదనపు పిఆర్వో వి. శ్రీనివాసరావు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు వెంటనే వేతనాలు చెల్లించాలి

**వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్**



**బోనకల్, ఏప్రిల్ 03, ప్రజా జ్యోతి:** మండలపరిధిలోని ముష్టికుంట్ల,చిరునోముల,గోవిందాపురం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు విస్తృతంగా పరిశీలించారు.పలువురు కూలీలతో వారు స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా చేసిన పనులకు బిల్లులు రాక ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కూలీలకు వేతనాలు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ డిమాండ్ తరుపున చేశారు.లేనియెడల కూలీలతో కలసి మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ సభ్యులు భద్రాచలం వెంకన్న ,ఉపేందర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరలు పంపిణీ చేసిన ఎస్.కె గౌస్ ఉద్దీన్



**కారేపల్లి,ఏప్రిల్ 03, ప్రజాజ్యోతి:**
బిఆర్ఎస్ పార్టీ వైరా సోషల్ మీడియా కోఆర్డినేటర్, సింగరేణి గ్రామపంచాయతీ మాజీ 10వ వార్డు సభ్యులు షేక్ గౌసుద్దిన్ బుధవారం మండల కేంద్రంలో చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భరత్ నగర్ కాలనీలో మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గౌసుద్దీన్ మాట్లాడుతూ రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రతి సంవత్సరం మహిళలకు చీరలు పంచడం జరుగుతుందని,ఈ సంవత్సరం కూడా నిరుపేద మహిళలకు రంజాన్ కానుకగా చీరల పెంచడం జరిగిందని అన్నారు.ఈ చీరల పంపిణీ కార్యక్రమంలో నాగరాజుతోపాటు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పని ప్రదేశాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలి

**దాసరి మల్లయ్య, బన్సీలాల్**

**కారేపల్లి, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:**



సింగరేణి మండలం పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో బుధవారం ఉపాధి హామీ పనులను ప్రదేశాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక నాయకులు దాసరి మల్లయ్య, బానోత్ బన్సీలాలు పర్యటించి పని ప్రదేశాల్లో సౌకర్యాల గురించి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విపరీతమైన ఎండలు ఉన్న దృష్టిలో ఉంచుకొని పని ప్రదేశంలో టెంట్లు ఏర్పాటు చేయాలని మంచి నీటి సౌకర్యం ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని ప్రతి ఒక్కరికి 200 పని దినాలు కల్పించి కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి రూ 600 చెల్లించాలని గడ్డ పలుకులు, పారలు, తట్టలు ప్రభుత్వాన్ని అందించాలని డిమాండ్ చేశారు. పేస్లిప్ అందించడంతోపాటు వారం వారం బిల్లులను చెల్లించాలని ప్రజా పాలన గ్రామసభలో దరఖాస్తు చేసుకున్న 18 సంవత్సరాలు నిండిన అర్హులందరికీ సంవత్సరానికి రూ12000 వెంటనే చెల్లించాలని కూలీలందరికీ కూలి బంధు ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పచ్చిపాల నరసయ్య దాసరి సైదులు బానోత్ శంకర్ జ్యోతి సరోజిని వీరలాల్ ఉపాధి హామీ మెట్లు కూలీలు పాల్గొన్నారు.

### 2వ రోజు మజ్జిగ పంపిణీ చేసిన దాత సిగ్మా ల్యాబ్ అధినేత కృష్ణ

**ప్రయాణికులకు ఆర్టీసీ సిబ్బందికి మజ్జిగ వితరణ**



**కల్లూరు ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి) :** పట్టణంలో ప్రముఖ రక్త పరీక్ష కేంద్రం అధినేత పరిగడుపు కృష్ణ మానవతా దృక్పథంతో నూతన బస్ స్టాండ్ లో బుధవారం ప్రయాణికులకు,ఆర్ టీ సీ సిబ్బందికి మజ్జిగ వితరణ చేసి ఆయన మానవత్వాన్ని చాటుకున్నారు. అనంతరం కృష్ణ మీడియాతో మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉండటంతో ప్రయాణికులకు ఆర్టీసీ సిబ్బందికి మజ్జిగ ప్యాకెట్లు అందించి వారి దాహాన్ని తీర్చినందుకు,సమాజంలో ఇటువంటి సేవలు చేయడము నాకు చాలా సంతోషంగా ఉన్నదని ఆయన తెలిపారు. ఆర్ టీ సీ సిబ్బంది పరిగడుపు కృష్ణ కు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్క్రమంలో ఆర్ టీ సీ సిబ్బంది ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# యక్షశ్రీ డిజి స్కూల్ విద్యార్థికి నవోదయ సీట్

**స్కూలు కరస్పాండెంట్ పి శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థి వైష్ణవ్**



**ముదిగొండ ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి)**
జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఇటీవల ప్రకటించిన ఆరో తరగతిలో ప్రవేశ పరీక్ష ఫలితాలలో ముదిగొండ గ్రామ చెందిన విద్యార్థి ఉడుగుల వైష్ణవ్ తన ప్రతిభను చాటాడు. మండల కేంద్రమైన ముదిగొండకు చెందిన యక్షశ్రీ డిజి స్కూల్ లో ఐదవ తరగతి చదువుతున్నాడు. ఈ యక్షశ్రీ స్కూల్ యాజమాన్యం తన చదువును గుర్తించి తనపట్ల శ్రద్ధ వహించి తనకు నవోదయపై ప్రత్యేక కోచింగ్ ఇవ్వటం వల్లనే పాలేరు నవోదయ విద్యాలయంలో సీటు సాధించగలిగానని, తనుకు సీటు రావడానికి కారణం స్కూలు కరస్పాండెడు పి.శ్రీనివాస్, డైరెక్టర్ పి. కరుణశ్రీ, అధ్యాపకుల బృందం వల్లనే ఇది సాధ్యమైందని వాళ్ళకి కృతజ్ఞతలు తెలిపారు. వైష్ణవ్ తల్లిదండ్రులు సురేష్, ఉమారాణి తన కొడుకు ప్రతిభను గుర్తించి ఉన్నత విద్యను అందించిన స్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ కష్టపడి చదివితే ఏదైనా సాధ్యమవుతుందని యక్షశ్రీ డిజి స్కూల్ తరఫున వైష్ణవ్ నిరూపించారని, వైష్ణవ్ ఉన్నత చదువు గొప్ప ప్రయోజకుడు కావాలని యక్షశ్రీ డిజి తరపున కోరారు. విద్యార్ధులకు ఉన్నతమైన విద్య అందిచటమే యక్షశ్రీ డిజి స్కూల్ లక్ష్యమన్నారు. అనంతరం ప్రతిభకు పాఠశాల యజమాన్యం, అధ్యాపక బృందం, వైష్ణవ్ ని అభినందించారు.

# చైనా మిర్చి ఫ్యాక్టరీ ఎదుట కార్మికులు ఆందోళన



**ముదిగొండ ఏప్రిల్ 03(ప్రజాజ్యోతి)**
ముదిగొండ పారిశ్రామిక ప్రాంతంలో (చెంగ్ వాంగ్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్) మిర్చి ఫ్యాక్టరీ ఎదుట కార్మికులు బుధవారం ఆందోళన నిర్వహించారు.ఫ్యాక్టరీల్లో విధులు నిర్వహిస్తున్న స్థానిక కార్మికులను అర్ధాంతరంగా తొలగించి వలస కార్మికులను విధుల్లోకి తీసుకోవటం ఏమిటని కార్మికులు ఆవేదనతో నిరసన వ్యక్తం చేశారు.ఫ్యాక్టరీ సక్రమంగా పనిచేయటం లేదని యజమాన్యం సాకు చెప్పి విధులనుండి తొలగించిందని కార్మికులు ఆవేదన వెళ్ళబుచ్చారు.ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులను ఫ్యాక్టరీ విధుల్లోకి తీసుకోవటం ఏమిటని కార్మికులు వాపోయారు. వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేనియెడలో ఆందోళనలను కొనసాగిస్తామని కార్మికులు యజమాన్యాన్ని హెచ్చరించారు. కార్మికుల ఆందోళనకు సిపిఐ(ఎం),న్యూడెమోక్రసి, సిఐటియు, ఐఎన్టియుసి, ఐఎఫ్టియు సంఘాలు సంఘీభావం ప్రకటించాయి.కార్మికుల న్యాయమైన సమస్యను చైనా మిర్చి ఫ్యాక్టరీ యజమాన్యం పరిష్కరించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి.కార్మికులను విధుల్లోకి తీసుకుని యెడల మద్దతుగా ప్రత్యక్ష ఆందోళన కొనసాగిస్తామని కార్మిక సంఘాల నాయకులు తెలిపారు.

**కార్మికులను కలిసిన కార్మిక సంఘాల నాయకులు.**
ముదిగొండ చైనా మిర్చి ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులను అర్ధాంతరంగా విధుల నుంచి తొలగించడానికి నిరసిస్తూ ఫ్యాక్టరీ గేటు ముందు బుధవారం ఆందోళన నిర్వహించిన కార్మికులను ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎ వెంకన్న,పివైఎల్ జిల్లా అధ్యక్షులు మాదారపు ఉమాశంకర్,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకటరామిరెడ్డి,ఐఎన్టియుసి మండల అధ్యక్షులు ఉసికల రమేష్ కార్మికులను కలిసి వారు చేసే ఆందోళనకు సంఘీభావంగా ప్రకటించి మద్దతు పలికారు.ఈసందర్భంగా వారు కార్మికులతో మాట్లాడారు.చైనా మిర్చి ఫ్యాక్టరీ యజమాన్యం కార్మికులను విధుల్లోకి తీసుకుపోతే ఆందోళన ఉదృతం చేస్తామని వారు పేర్కొన్నారు.

# భూ దందాలపై మంత్రి తుమ్మలకు ఉపేంద్ర బాయి వినతి



**ఖమ్మం ఏప్రిల్ 3 ప్రజాజ్యోతి**
గత ప్రభుత్వ హయాంలో యద్దేచ్ఛగా భూ దందా కొనసాగించిన కొందరు వ్యక్తులు కొత్త ప్రభుత్వం ఏర్పడినా కూడా తమ దందాను కొనసాగిస్తున్నారని , వీరిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి బుక్యా ఉపేంద్ర , రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు మంగళవారం ఆయన క్యాంప్ కార్యాలయంలో కలుసుకుని వినతి పత్రాన్ని సమర్ధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రఘునాథ మండలంలోని ఉదయ నగర్ లో సర్వే నెంబర్ 192 లో పేదలకు కేటాయించిన సుమారు 400 ఇళ్లను అక్కడి సర్పంచ్ సర్పంచ్ భర్త ఉప సర్పంచ్ తో పాటు మరికొందరు , మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అండదండలతో అధికారులతో కుమ్మక్కై ఒక్కో ప్లాట్ ను సుమారు లక్ష రూపాయలు చొప్పున అమ్ముకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వారు ఇంకా తమ భూ దందాను కొనసాగిస్తున్నారని విమర్శించారు. పేదలకు కేటాయించిన ఆ ప్లాట్ లను వెంటనే స్వాధీన పర్చుకోవడం తోపాటు సర్పంచ్ ఉప సర్పంచ్ మరి కొందరు వ్యక్తులపై క్రిమినల్ తీసుకోవాలని సూచించారు. అలాగే వీరికి సహకరించిన ప్రభుత్వ అధికారుల పాత్ర గురించి విచారణ నిర్వహించి, వారిపై శాఖా పరమైన చర్యలు చేపట్టాలని విన్నవించారు. ఈ మొత్తం అంశాలను వినతి పత్రంలో పేర్కొన్నామని , ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సానుకూలంగా స్పందించడం జరిగిందని తెలిపారు. వినతి పత్రం సమర్పించిన బృందంలో మీరు నాని సావిత్రిబాయి పూలే మహిళా సంఘం , సావిత్రి మాత సైన్యం నాయకులు ఝాన్సీ , లక్ష్మి ,కవిత ,చందు , కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.